జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
కామారెడ్డి
శుక్రవారం 17 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## మాజీమంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి

### మహమ్మద్ షబ్బీర్ అలీ



**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యేలు వినోద్, రాంమోహన్, ఖైరతబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిణి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. తొలుత మెగా రక్త దాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భదతలపై సమాజంలో ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే ముందు సాధారణ రూల్స్ తెలిసి ఉండాలని, తప్పుడు త్రోవలో వాహనాలను నడుపకూడదని, అలా నడిపే సమయంలో ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడడం చేయకూడదని, వాహనాలు అతివేగంగా నడిపించకూడదని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు రదుపరాడని తెలిపారు. ఆపద్రతాభవంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి, కొన్ని సమయాల్లో ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు. లింగం పేట్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దలనీ తెలిపారు. సామాజిక సేవలో భాగంగా దాతలు 200 హెల్మెట్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, వాటిని తప్పని సరిగా ధరించి వాహనాలు నడుపాలని తెలిపారు. పోలీసు వారి సహకారంతో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అతి వేగం, రాష్ గా వెళ్ళడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సగటున దేశంలో 1.70 లక్షల మంది, రాష్ట్రంలో 6000మంది, కామారెడ్డి జిల్లాలో 270 మంది ప్రమాదాల వలన మరణిస్తున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. ప్రతీ వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, షీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్, హెల్మెట్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, అడ్వకేట్ మొయిన్ అహ్మద్ ఖాద్రి, డిఎస్పీ, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్వహించే సర్వేలు పక్కాగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ వి. విక్టర్

**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. గురువారం దోమకొండ మండలం చిత్తమాన్ పల్లి, బీబీపెట్ మండలం తుజల్పూర్ గ్రామాలలో రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా సర్వే పనులు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే పనులు కొనసాగించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట రెవిన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## సాగుకు ఉపయోగం లేని భూముల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తాడ్వాయి జనవరి 16 (ప్రజా జ్యోతి)** సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తాడ్వాయి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 107 లోని భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలకై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలోని భూములను పరిశీలించడం జరుగుతున్నదని తెలిపారు. గత రికార్డుల ఆధారంగా వ్యవసాయానికి అనువుగా లేని భూముల వివరాలు ఈ నెల 20 లోగా పరిశీలన బృందాలు పరిశీలిస్తారని తెలిపారు. ఆయా క్షేత్ర స్థాయిలో పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ లు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ రహీముద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా తులసి వారియర్స్ టీమ్







**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క టోర్నమెంట్లో ఆరు ఫ్రాంచైజర్లు అంజి టీవీ బజరంగీస్ ,డిష్ రవి రేంజర్స్, హెూమ్ డీజే డైమండ్స్, రంగు టైగర్స్, రాయర్స్ అఫ్ మహీపాల్, మరియు తులసి వారియర్స్ టీంలు పాల్గొనడం జరిగింది. నాలుగు రోజులగా ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంటు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్లో డిష్ రవి రేంజర్స్ వర్సెస్ తులసి వారియర్స్ తలపడగా హెూరాహెూరీ గా జరిగిన ఫైనల్లో తులసి వారియర్స్ టీం ఆర్ పి ఎల్ సీజన్ 5 విజేతగా నిలవడం జరిగింది. ఈ యొక్క టోర్నీలో ప్రారంభ మ్యాచ్ నుండి చివరి మ్యాచ్ వరకు మంచి ప్రతిభ చూపి బ్యాటింగ్ లో 169 రన్స్ చేసి, బౌలింగ్లో 13 వికెట్లు తీసినటువంటి తులసి వారియర్స్ టీం కెప్టెన్ చింటుకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలవడం జరిగింది. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా బండ కింది రమేష్ నిలవడం జరిగింది. అదేవిధంగా టోర్నీ ఆధ్యాంతం ఫిల్లింగ్ లో ఉత్తమ ప్రతిభ చూపిన టువంటి తులసి వారియర్స్ టీమ్ మెంబర్ గుర్రాల రాజుకు బెస్ట్ ఫిల్టర్ అవార్డు, టోర్నీ ఆధ్యాంతం బ్యాటింగ్లో రాణించిన రాయార్స్ ఆప్ మహిపాల్ టీమ్ మెంబర్ వంశి సచిన్ కు బెస్ట్ బ్యాటర్ అవార్డు, టోర్నీ ఆధ్యాంతం బౌలింగ్లో రాణించిన రంగు టైగర్స్ టీం సభ్యుడు రాజ్ కుమార్ కు బెస్ట్ బౌలర్ అవార్డు లకు పొందారని ఆర్ పి ఎల్ సీజన్ 5 మేనేజ్మెంట్ మిల్కా తెలపడం జరిగింది. తులసి వారియర్స్ టీమ్ ఫ్రాంచైజర్స్ దోమల శ్రీధర్ మాట్లాడుతూ తులసి వారియర్స్ టీమ్ ను ముందు ఉండి ఆర్పిఎల్ సీజన్ 5 విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ కెప్టెన్ చింటును అభినందించడం జరిగింది. అదేవిధంగా తులసి వారియర్స్ తరఫున వెటర్నర్ ప్లేయర్గా దిగి ఆధ్యాంతం ఆకట్టుకున్న ఆటతో అలరించి కీలకమైన ఫైనల్ బ్యాటింగ్లో 19 రన్స్ చేసి, బౌలింగ్లో మూడు వికెట్లతో రాణించి ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచి జూనియర్స్ కి ఆట విధానం ఏంటిదో తెలిపినటువంటి సీనియర్ ప్లేయర్ బండ రమేష్ కి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ కు టెక్నికల్ టీం గా ఆరుగురు ప్రవీణ్ , బండ రమేష్, శ్రీధర్ గౌడ్, గుర్జకుంట స్వామి, భూపతి శ్రీనివాస్ మరియు బాలరాజు,గ్రామ పెద్దలకు నాలుగు రోజులపాటు టూర్ ని ఆద్యంతం ముందుండి టోర్నమెంట్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అదేవిధంగా టోర్నీ నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించినటువంటి మిల్కా మరియు గ్రౌండ్ టీం మెంబెర్స్ కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం తెలిపారు.

## బడి బయట పిల్లల గుర్తింపు



**నాగిరెడ్డి పేట్,జనవరి 16(ప్రజాజ్యోతి):** బడి బయటి పిల్లలను గుర్తించేందుకు సీఆర్పీలు సర్వే చేపట్టారు. ఇందులో భాగంగా నాగిరెడ్డి పేట్ మండలంలోని మెల్లకుంట తండాలో గురువారం బడిబయట సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో భాగంగా ఆరు నెలలుగా బడికి వెళ్లకుండా ఉన్న ఏడో తరగతి విద్యార్థిని సంధ్యను గుర్తించారు. ఈ సందర్భంగా సీఆర్పీలు రాజు, కృష్ణస్వామి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపించాలని సూచించినట్లు వారు తెలిపారు.

## ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా - 2025

**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** జనవరి 20, 2025 న బిచ్కుంద ప్రభుత్వ ఐటిఐ లో ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా నిర్వహించబడనుందనీ ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను కల్పించడానికి విశేషంగా ఆహ్వానించబడినది. ఫుడ్ డివిజన్ (హైదరాబాద్) , వరుణ్ మోటార్స్ , మహేంద్ర మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొనబోతున్నాయి. అభ్యర్థులకు ముఖ్య సూచనలు..హాజరు కాగోరు అభ్యర్థులు క్రింద పేర్కొన్న ధృవపత్రాలను తప్పనిసరిగా తీసుకురావలెను 1)ఐటిఐ పాస్ సర్టిఫికెట్ 2) 10వ తరగతి మెమో 3)ఆధార్ కార్డ్ 4)అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీ %ప్త్రశీ% వెబ్సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలి. కార్యక్రమ వివరాలుతేదీ 20 జనవరి 2025 సమయం ఉదయం 10:00 గంటలకు స్థానం ప్రభుత్వ ఐటిఐ, బిచ్కుంద. ఈ కార్యక్రమం అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందే మరియు ఉపాధి పొందే అద్భుతమైన అవకాశం. కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయమని మనవి. మరింత సమాచారం కోసం ప్రిన్సిపాల్ ,ప్రభుత్వ ఐటిఐ, బిచ్కుంద,కామారెడ్డి జిల్లా, తెలంగాణ EMail Id:- govtitibichkunda@gmail.com నందు సంప్రదించవలెనని తెలిపారు

## సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



**రాజంపేట, జనవరి 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో రేషన్ కార్డుల కోసం కొనసాగుతున్న సర్వేను మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) రఘురాం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందిని పలకరించి వారికి పలు సూచనలు చేశారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు సేకరించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించేందుకు సర్వే సక్రమంగా జరగాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో నర్సింలు ఆత్మహత్య

### - బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజంపేట జనవరి 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కొమ్ము నర్సింలు (37) అప్పుల భారాన్ని భరించలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన తెలుసుకున్న రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు అంకం కృష్ణారావు, బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 2 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కాజి దిలీప్, కొమ్ము యాదగిరి, పెర్క సతీష్, కైరం కొండ సిద్దరాములు, చిన్న రాములు, పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి


### -స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్



**నాగిరెడ్డి పేట్ జనవరి 16(ప్రజాజ్యోతి):** ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్వచ్ఛంద సంస్థ కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు గురువారం నాగిరెడ్డి పేట్ మండలంలోని మెల్లకుంట తాండ గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ టి స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ తాము సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని,కుటుంబం మరియు మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా,ప్రభుత్వ బ్యాంకులలో పొదుపు చేయాలని సూచించారు. బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని, వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగు పరుచుకోవచ్చన్నా రు. వీటితోపాటు ఏటీఎం వాడకం గురించి అందరూతెలుసుకోవాలని మరియు ప్రజా ప్రయోజత పథకాలైనా అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా మనం ఉన్నా లేకున్నా మన కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాగా లభిస్తుందన్నారు. అలాగే నాణేల నాణ్యత, మన్నిక మరియు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మన్, బ్యాంకింగ్ బ్యాంకులలో అందించేటటువంటి సేవలపై అవగాహన కలిగించేందుకు,లింగంపేట,ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట మండలాలలో సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అనవసరమైనటువంటి లింకులను ఓపెన్ చేయొద్దని, మరియు ఓటీపీలను తెలియని వ్యక్తులతో చెప్పకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు మన్నె క్రిష్ణ,జోడు లక్ష్మణ్,గ్రామ మాజీ సర్పంచ్ వసురాం,గ్రామ పెద్దలు మాల్యానాయక్,దేవిసింగ్ రావుజ్య రెడ్య,రవి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల ప్రచారం

**తాడ్వాయి జనవరి 16(ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం సంతాయ పేట గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులను జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన ఎమ్మెల్యే మదన్మోహన్ చేస్తున్న అభివృద్ధి పనులు బాగున్నాయని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి ,గ్రామ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ, మండల సమన్వయ కమిటీ సభ్యులు, బండారి సంజీవులు, రాజు పంతులు, కోటగిరి మురళి, జంగం జగదీశ్వర్, మ్యడం బాలయ్య, కంది విట్టల్, శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి**

**-ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి**



**తాడ్వాయి జనవరి 16(ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలం లోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రజలకు వివరించామని, ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి కరెంట్ బిల్లు మాఫీ చేయడం, గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ, రైతులందరికీ 80% రుణమాఫీ చేయడం, జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు, స్థలం లేని వారికి ఉచిత స్థలం, రైతు భరోసా, ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. తాడ్వాయి మండలంలో అత్యధికంగా సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ, ఎల్ఓసిల చెక్కుల పంపిణీ ప్రజలకు అందాయని తెలిపారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో సర్పంచ్ , ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని వారు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు లభిస్తాయని తెలిపారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తరలించవద్దు


**-వ్యవసాయ విశ్వవిద్యాలయ డైరెక్టరుకు వినతి పత్రం అందజేత**

**-అందజేసిన మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి**



**నాగిరెడ్డిపేట్ జనవరి16(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మాలుతుమ్మెద శివారులో గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తరలించవద్దని గురువారం రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ డైరెక్టర్ మల్లారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో 2015 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఈ కళాశాలను అర్ధాంతరంగా సిద్దిపేట జిల్లా తొర్నాలకు తరలించడం సమంజసం కాదని ఈ కళాశాల విలీనం చేయడం వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు మెదక్ ఇతర జిల్లాల గ్రామీణ ప్రాంత నుంచి వచ్చినవిద్యార్థులు నష్టపోతారని వివరించారు. కళాశాల తరలింపును విరమించుకోవాలని ఆయన వినతిపత్రం లో కోరారు.

# చైన్ స్నాచింగ్ ఘటన: అనుమానితుల గుర్తింపు కోసం ప్రజల సహకారం అవసరం





**రాజంపేట (బిక్కనూర్) జనవరి 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామం మరియు బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామాలలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనల నేపథ్యంలో అనుమానితులను గుర్తించేందుకు భిక్కనూర్ పోలీసులు చర్యలు చేపట్టారు. పోలీసుల సమాచారం ప్రకారం, అనుమానితులు బ్లాక్ కలర్ యూనికాన్ బండిపై ప్రయాణిస్తూ ఈ ఘటనలకు పాల్పడ్డారు. ఈ ఇద్దరి ఫోటోలను విడుదల చేసి, వారిని ఎవరు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన నంబర్లు భిక్కనూర్: 8712686153 భిక్కనూర్: 8712686154 బిబిపేట్: 8712686157 రాజంపేట: 8712686158ప్రజల సహకారంతో ఈ ఘటనలను కట్టడి చేసి, బాధితులకు న్యాయం చేయడంలో సహాయపడతామని పోలీసులు తెలిపారు

# ఎమ్మెల్యేను కలిసిన మండల బీజేపీ నేతలు



**రాజంపేట (బిక్కనూర్) జనవరి 16 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల బీజేపీ నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు తమ పార్టీ జిల్లా కార్యవర్గ వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. బీజేపీ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. సమావేశంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా వెరిఫికేషన్ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలములోని గొల్లపల్లి గ్రామములో రైతు భరోసా వెరిఫికేషన్ ను పరిచిలించిన అడిషినల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో సువర్ణ, అగ్రి కల్చర్ అధికారి భాను శ్రీ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్ , ఎంపీడీవో తిరుపతి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ జనార్దన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో ఒకరు రిమాండ్



**నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి):** వ్యక్తిని హత్య యత్నానికి చేయడానికి పాల్పడిన కేసులో బుధవారం రాత్రి ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట్ మండలంలో వెంకంపల్లి గ్రామానికి చెందిన శిఖం భూమి విషయంలో జరిగిన ఘర్షణలో సురేందర్ రెడ్డి పై దాడి చేసిన ఆకిడి జమాకార్ రెడ్డిపై హత్యాయత్నం కింద కేసు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు. డా. రవీందర్ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వారిగా ప్రగతి గురించి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు అమలు గురించి ప్రయివేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ గురించి సమీక్షించారు. ప్రతిఒక్క ఆసుపత్రి తప్పకుండా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ క్రింద రిజిస్ట్రేషన్ చేయాలి అని తెలిపారు. ఇట్టి విషయంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ద వహించాలి అని సూచించారు. జిల్లా లో పి. హెచ్. సి. లలో అదనపు గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలి అని మరియు హెచ్. ఆర్. సిబ్బంది కొరత గురించి జిల్లా కు కావలసిన అవసరాల గురించి ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృత తనిఖీలు చేపట్టాలని ప్రయివేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ పట్ల ప్రత్యేక సెల్ ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. ఎన్. సి. డి. ప్రోగ్రాం లో బ్లడ్ షుగర్ పరీక్షల గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ పరీక్షలు పెరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డి. ఎం. హెచ్. ఓ. డా. చంద్ర శేఖర్, డా. శిరీష, డా. అనురాధ, డా. విద్య, డా. ప్రభు దయ కిరణ్, మాస్ మీడియా అధికారి వేణుగోపాల్ హెచ్. ఈ. ఓ. చలపతి, తదితరులు పాల్గొన్నారు.